# బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

- రోజురోజుకూ పెరుగుతున్న చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి, కొప్పుల ఈశ్వర్



ధర్మపురి: చందోలి ప్యాక్స్ డైరెక్టర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి/ధర్మపురి రూరల్/గొల్లపల్లి, నవంబర్ 17: ధర్మపురి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసలు జోరు కొనసాగుతున్నది. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్ది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మంత్రి ఈశ్వర్ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై చేరుతున్నామని వారు పేర్కొన్నా రు. తాజాగా శుక్రవారం గొల్లపల్లి మండలం చందోలి పీఏసీఎస్ డైరెక్టర్ ముస్కు రాంరెడ్డి తన అనుచరులతో కలిసి మంత్రి ఈశ్వర్ సమక్షంలో ధర్మపురి పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎండపల్లి మండలం సూరారం గ్రామానికి చెందిన బుచ్చయ్య, చిరంజీవి, సంతోష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు దాదాపు వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా ధర్మపురి మండలం రాజారం, దమ్మన్నపేట, నక్కలపేట గ్రామాలకు చెందిన దాదాపు వంద మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టోపై గ్రామా ల్లో ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో చందోలి సహకార సంఘం అధ్యక్షుడు మాధవరావు, నాయకులు పాల్గొన్నారు.

### అన్నమనేని సత్యనారాయణరావు ఆధ్వర్యంలో

వెల్గటూర్, నవంబర్ 17: కిషన్‌రావుపేట గ్రామం నుంచి అన్నమనేని సత్యనారాయణరావు ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కొప్పుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మేర్గు కొమురయ్య, గంగుల నగేశ్, కొప్పుల విద్యాసాగర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి రామ్మోహన్‌రావు, గాజుల మల్లేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోగ రాజయ్య, నాయకులు కొదురుపాక అనిల్, గాజుల భానేశ్, అల్లె వెంకటేశ్ ఉన్నారు. కాగా పార్టీలో చేరిన వారిలో డాంక శాంతయ్య, తరాల్ల చంద్రయ్య, కనుక నల్లగొండయ్య, కుమార్, దేవదాస్, మల్లేశ్, రాజు, శంకరయ్య, చిన్నయ్య తదితరులు ఉన్నారు.



అన్నమనేని సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కొప్పుల సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్న నాయకులు



ముడుపులతో పాదయాత్రగా వెళ్తున్న నాయకులు

# దళితుల ఓట్లన్నీ బీఆర్ఎస్‌కే..

- మంత్రి ఈశ్వర్ వెంటే దళిత సమాజం
- దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం
- రాయపట్నం నుంచి ధర్మపురి వరకు పాదయాత్ర
- ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవాలని నర్సన్నకు ముడుపు


ధర్మపురి, నవంబర్ 17: ధర్మపురి నియోజకవర్గంలోని దళితుల ఓట్లన్నీ బీఆర్ఎస్‌కేనని, దళితుల కన్నీళ్లను, కష్టాలను తొలగించేందుకు కంకణం కట్టుకున్న సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ వెంటే దళిత సమాజం ఉంటుందని ఆ సంఘం నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం నియోజకవర్గ స్థాయి దళిత సంఘాల ఆధ్వర్యంలో రాయపట్నం వద్ద ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని దళిత సంఘాల నాయకులు, దళితులు శుక్రవారం రాయపట్నం వద్దకు చేరుకొని కూడలి వద్ద సమావేశమయ్యారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నవంబర్ 2న ధర్మపురిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభా వేదిక మీదుగా నియోజకవర్గంలోని దళితులందరికీ ఒకేసారి దళితబంధు వర్తింపజేస్తానని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ దళితులకు వెన్నుదన్నుగా నిలిచి దళితుల పాలిట దేవుడిగా మారారన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదన్నారు. దళితబంధు పథకం రాబోయే రోజుల్లో దేశంలోని దళితుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులకు చోటుచేసుకోబోతున్నదన్నారు. సీఎం కేసీఆర్ బాటలో ఇతర రాష్ట్రాలు కూడా నడవాల్సిన అవసరం ఉందన్నారు.

### రాయపట్నం నుంచి ధర్మపురికి పాదయాత్ర


మంత్రి ఈశ్వర్‌కు మద్దతుగా దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాయపట్నం నుంచి ధర్మపురి వరకు ఎనిమిది కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రగా బయలుదేరిన దళిత సంఘాల నాయకులకు రాయపట్నం, బూరుగుపల్లి, తిమ్మాపూర్, రామయ్యపల్లి, ధర్మపురిలో ఆయా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పాదయాత్రగా ధర్మపురికి చేరుకున్న దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అక్కడ నుంచి లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి చేరుకొని మంత్రి ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ స్వామివారికి ముడుపు కట్టారు. కార్యక్రమంలో ధర్మపురి ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, దళిత సంఘాల నాయకులు అనంతుల లక్ష్మణ్, ఆవునూరి శ్రీకాంత్, దుర్గం రవి, మల్లయ్య, హన్మాండ్లు, ప్రభాకర్ తదితరులున్నారు..

## నర్సన్న సన్నిధిలో అడిషనల్ డీజీపీ పూజలు

ధర్మపురి, నవంబర్ 17: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి సన్నిధిలో శుక్రవారం పోలీస్ అబ్జర్వర్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఏ సతీశ్ గణేశ్ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన సిబ్బంది మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా ఆశీర్వదించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో ఈవో శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేద పండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంబి నరసింహామూర్తి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, పురోహితులు సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, ఎస్‌ఐ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.



అడిషనల్ డీజీపీకి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందజేస్తున్న దేవస్థానం ఈవో



పెగడపల్లి: మండలకేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గొల్లపల్లి : కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్ వస్తే కటిక చీకటే..

- ధర్మపురి మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కే ఓటు వేయాలి
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

ధర్మపురి/ ధర్మపురి రూరల్, నవంబర్ 17: మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ధర్మపురి ప్రగతిని నివేదిస్తూ, ఓట్లను అభ్యర్థిసున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకట్లే శరణ్యమంటూ విమర్శిస్తున్నారు. ధర్మపురి పట్టణంలోని 7, 8, 9వ వారుల్లో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ధర్మపురి మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కే ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, జువ్వాడి అశోక్ రావు, భారతపు మంజుల-గుండయ్య, కస్తూరి నాగభూషణం, శ్రీనివాస్, తిమ్మాపూర్ సర్పంచ్ కాళ్ల శేఖర్, ప్రదీప్, ప్రసాద్, గడ్డం బాలరాజు తదితరులున్నారు.

**పెగడపల్లి, ఐతుపల్లి, కీచులాటపల్లి గ్రామాల్లో**

పెగడపల్లి, నవంబర్ 17: పెగడపల్లి, ఐతుపల్లి, కీచులాటపల్లి గ్రామాల్లో మంత్రి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మేర్గు శ్రీనివాస్, జిట్టబోయిన కొండయ్య, రాచకొండ స్వన్న-ఆనందం, పార్టీ మండల అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు ఇరుగురాల ఆనందం, ఎంపీటీసీ కొత్తపల్లి రవీందర్, కో ఆప్షన్ సభ్యుడు రహీం, పార్టీ గ్రామ అధ్యక్షుడు బోగ లక్ష్మీనారాయణ, ద్యావ వెంకటరెడ్డి, నాయకులు పలుమారు విజయ్‌యాదవ్, గోలి సంజీవరెడ్డి, పొనుగోటి శాంతపురావు, రౌట్ల లచ్చయ్య, గోపాల్‌రెడ్డి, సత్యం, రాకేశ్, అజయ్, లక్ష్మణ్, పద్మ, లక్ష్మి, జమున, గంగవ్వ తదితరులున్నారు.

**ముక్కట్రావుపేట, గొడిసెలపేటలో**

వెల్గటూర్, నవంబర్ 17: మండలంలోని ముక్కట్రావుపేట, ఎండపల్లి మండలంలోని గొడిసెలపేటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముక్కట్రావుపేటలో మంత్రి కొప్పుల సతిమణి కొప్పుల స్నేహలత ఇంటింటా ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కూస మధుకర్, ఎండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చింతల తిరుపతి, మెతుకు స్వరూప-స్వామి, సర్పంచ్ ఆగండ్ల తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు ముస్కు దేవేందర్‌రెడ్డి, కొప్పుల విజయ్, కొప్పుల ప్రసాద్, గంగాధరి శంకరయ్య, సందీప్, పీటర్, ఉదయ్, భీమయ్య, పవన్ తదితరులు ఉన్నారు.

**గొల్లపల్లి మండలంలో**

గొల్లపల్లి, నవంబర్ 17: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం గడపగడపకూ ప్రచారం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, కారు గుర్తుకు ఓటు వేసి ధర్మపురి ఎమ్మెల్యేగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జలంధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగా రెడ్డి, నాయకులు శ్యాం సుందర్ రెడ్డి, కొండాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మహిపాల్, లచ్చయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.